


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 18 జూన్ 2025 పేజీలు 05


### ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే

## విత్తనాలు, ఎరువులు విక్రయించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**వాంకిడి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వంచే గుర్తించబడిన విత్తనాలు, ఎరువులను రైతులకు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర విత్తనాలు, ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి నిల్వలు, రసీదు పుస్తకం, రిజిస్టర్లు, ఎరువుల గోదామును



పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దుకాణం ఎదుట ధరల పట్టిక, దుకాణంలోని నిల్వల వివరాలు ప్రదర్శించాలని తెలిపారు. రైతులకు విక్రయించినప్పుడు తప్పనిసరిగా రసీదు జారీ చేయాలని, రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రసీదులను జాగ్రత్తగా తమ వద్ద భద్రపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకిడి తహసీల్దార్ డి. కవిత, వ్యవసాయ అధికారి మిలింద్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

### నకిలీ పత్రాలు సృష్టించి

## భూములు కబ్జా చేస్తే ఖబర్దార్



- కబ్జా కు పాల్పడిన ముఠాలోని ప్రధాన నిందితుడు షేక్ అర్బాజ్ అరెస్ట్- ఐదుగురిపై కేసు నమోదు- కైలాస్ నగర్‌లో గల సొసైటీలోని రెండు ప్లాట్లు అక్రమ పత్రాలు సృష్టించి కాజేయాలనే పన్నాగం- ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

3లో

### ఒక మార్పు - అభివృద్ధికి మలుపు'లో

## భాగంగా రక్తదాన శిబిరం



2లో

### పరిసరాల పరిశుభ్రత

## ప్రతి ఒక్కరి బాధ్యత

### - ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ (ఉట్నూర్),సూర్య మేజర్ న్యూస్**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఆత్రం సుగుణక్క. తెలిపారు.ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల ప్రాంతాలో పిచ్చి మొక్కలను తొలగించి,పరిసరాలను శుభ్రం చేశారు. నివాస పరిసరాలను, ప్రభుత్వ కార్యాలయాలను




కూడా వర్షాకాలంలో. పిచ్చి మొక్కలు పెరగకుండా, మురికి నీరు చేరకుండా చూసుకోవాలని సూచించారు.నీటినిల్వతో ఈగలు, దోమలు వృద్ధి చెంది మలేరియా,డెంగ్యూ లాంటి వ్యాధులు వస్తున్నాయి. అందరూ అప్రమత్తంగా ఉండి, పరిసరాల పరిశుభ్రత కాపాడితే.. అనారోగ్యాల బారిన పడకుండా మన పని, మన బాధ్యత,మన ఆరోగ్యం మన చేతుల్లో మనము కాపాడుకుందాం. స్వచ్ఛ తెలంగాణ రాష్ట్రంగా ముందుకు సాగుదాం అని సుగుణక్క పిలుపునిచ్చారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ సునీల్ జాదవ్, కాంగ్రెస్ కార్యకర్తలు విశాల్ సంతోష్ జాదవ్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ అభివృద్ధి పనులలో

## టి.జి.ఎం.డి.సి. ద్వారా సేకరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రభుత్వం ద్వారా చేపట్టే అభివృద్ధి పనులలో ఉపయోగించే ఇసుకను టి.జి.ఎం.డి.సి. ద్వారా సేకరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఖనిజ, గనుల శాఖ, నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ప్రభుత్వం ద్వారా చేపట్టే అభివృద్ధి పనులకు తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఇసుక సేకరణ పై సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే ప్రభుత్వ అభివృద్ధి పనులు నీటిపారుదల శాఖల ప్రాజెక్టుల నిర్మాణం, భవన నిర్మాణాలు, వంతెనలు కాలువలు, రహదారులు, సింగరేణి, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులకు ఉపయోగించే ఇసుకను తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సేకరించాలని తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు అవసరమయ్యే ఇసుక కొరకు ఆన్ లైన్ ద్వారా ఇండెంట్లు సమర్పించాలని, జీరో పర్మిట్ ద్వారా క్వారీల నుండి మెటల్ తరలించాలని, జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఎ.డి. గంగాధర్ రావు, (టి.జి.ఎం.డి.సి.) పి. ఓ. రవీందర్, రోడ్లు భవనాల శాఖ అధికారి సురేందర్, పంచాయితీ రాజ్ ఈ. ఈ. ప్రభాకర్, నీటిపారుదల శాఖ ఈ ఈ లు గుణవంత్ రావు, ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారులకు నాణ్యమైన

## విద్యుత్ సేవలు అందించేందుకు కృషి



## ప్రజా ప్రభుత్వంలో

## తిరగబడ్డ ప్రజలు

- ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అన్యాయం అంటూ ధర్నా - వర్షాన్ని సైతం లెక్కచేయని అర్హులు - రెండవ విడతలో ఇళ్ళు ఇస్తానన్న ఎమ్మెల్యే - రెండవ విడతపై నమ్మకం లేదంటున్న ప్రజలు



3లో

### రైతుల ఖాతాలలో

## భరోసా నిధులు జమా

**ఆదిలాబాద్ ప్రతినిధి,జూన్17,సూర్య మేజర్ న్యూస్**

వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం నిధులు మంగళవారం రైతు ఖాతాలలో ప్రభుత్వం జమ చేసింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన అదిలాబాద్ జిల్లాలోని రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.వానాకాలం-2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద రైతుల బ్యాంకు ఖాతా వివరాలను,వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని తెలిపారు.ఈ వివరాలకు అనుగుణంగా పెట్టుబడి సాయం కింద మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 84,991 మంది రైతులకు 93.51 కోట్లు వారి ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. ( మిగితా...3లో )

సూర్య www.suryaa.com



# బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలి

**-యంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ - యంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్**



**బెల్లంపల్లి,జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కి యంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, యంసిపిఐ (యు) జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల, యువకుల పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం1993 సంవత్సరంలో బెల్లంపల్లి కేంద్రంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని, బెల్లంపల్లి సింగరేణి ప్రాంతం కావున ఈ కళాశాలలో మైనింగ్,ఎలక్ట్రికల్ ఇన్స్ట్రుమెంటేషన్ మరియు ఇతర కోర్సులను అందుబాటులో ఉంచిందని, ప్రతి సంవత్సరం వందలాదిమంది విద్యార్థులు ఈ కోర్సులను అభ్యసిస్తున్నారని, ఉత్తీర్ణులవుతున్నారని, ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని ఇక్కడి ప్రజలు, విద్యార్థులు కోరుకుంటున్నారని, రాజకీయ నాయకులు ఎలక్షన్లు వచ్చినప్పుడల్లా ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేస్తామని కల్లబొల్లి మాటలు ప్రజలను మభ్యపెడుతూ మోసగిస్తున్నారని, నాటినుండి నేటి వరకు పాలిటెక్నిక్ కళాశాలగానే మిగిలిందని ,ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకొని అప్గ్రేడ్ చేయించలేదని,దీనివల్ల విద్యార్థులు కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే స్తోమత లేక సాంకేతికవిద్యకు (ఇంజనీరింగ్) దూరమవుతున్నారని, గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది కళాశాలలను ఇంజనీర్ కళాశాలలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని, అందులో బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల పేరు లేకపోవడం చాలా బాధాకరమని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేసి విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పాటును అందిస్తూ, వారికి సహకరించాలని అన్నారు.

## భూ సమస్యల పరిష్కారానకే రెవెన్యూ సదస్సులు

**బేల, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రఘునాథ్ రావ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో



రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, రైతులతో మాట్లాడి వారి సందేహాలు నివృత్తి చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో పెండింగ్ మ్యుటేషన్‌లు, విస్తీర్ణంలో తప్పుల సవరణ, పట్టాపాస్‌బుక్‌లో సర్వేనెంబర్ తప్పుల సవరణ, తదితర సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. సదస్సులు నిర్వహించే గ్రామలను రెవెన్యూ అధికారులు ముందుగానే ఆయా గ్రామాల్లో చాటింపు వేయించి ప్రజలందరికీ తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు కార్యక్రమం

**చింతలమానేపల్లి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్**

ప్రగతి పథం సకల జన హితం మన ప్రజా ప్రభుత్వం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన భూభారతి చట్టంలో భాగంగా కర్జవెల్లి గ్రామంలోని గ్రామపంచాయతీలో మంగళవారం మండల రెవెన్యూ



అధికారి డిప్యూటీ తాసిల్దార్ మడావి దౌలత్ రెవెన్యూ సదస్సు కార్యక్రమంను నిర్వహించారు. భూభారతి చట్టం గురించి రైతులకు పలు సూచనలు చేసి ఈ భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను తీసుకొని పరిశీలించారు. పట్టాదారులకు భూ సమస్యల గురించి ఎలాంటి సమస్యలు ఉన్నా మండల రెవెన్యూ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు అఖిల, ఈశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### బడీడు పిల్లలు పనిలో కాదు

# పాఠశాలలో ఉండాలి

- పిల్లలు బడిలో పెద్దలు పనిలో
- చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్
- కొనసాగుతున్న బాల కార్మికుల గుర్తింపు

**ఆదిలాబాద్ జూన్17,సూర్య మేజర్ న్యూస్ :**

బడీడు పిల్లలు పనిలో కాదు పాఠాశాలల్లో ఉండాలనే కలెక్టర్ ఆదేశాల మేరకు బాల కార్మికులను గుర్తిస్తున్నామని చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలో ఆయా రెస్టాంటరెన్స్,పండ్లు, స్క్రప్ దుకాణాల్లో తనిఖీ చేశారు. బాల కార్మికులను గుర్తించి తల్లిదండ్రులతో పాటు వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.



గుర్తించిన బడీడు పిల్లలను వారు ఉంటున్న కాలనీల్లోని సమీప ప్రభుత్వ పాఠశాలు, కేజీబీవీల్లో చేర్పించారు.ఈ సందర్భంగా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మిలించేందుకు బాలల పరిరక్షణ సమితి కృషి చేస్తుందన్నారు. కలెక్టర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు దుకాణాల్లో తనిఖీ చేసి వారిని గుర్తిస్తున్నామన్నారు. బడీడు పిల్లలను వారు ఉంటున్న కాలనీల సమీపంలో గల పాఠశాలల్లో చేర్పిస్తున్నామన్నారు.బడిబయట ఉండకుండా వారి భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వ్యాపారులు కూడా చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్ట పరంగా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను పాఠశాల్లో చేర్పించి వారికి విద్య బుద్దులు నేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై అనిత, కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ సుదీప్ రెడ్డి, అవుట్ రిచ్ వర్కర్ ఆశ్వీని, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ రామకృష్ణ, సీఆర్పీ భానుప్రకాష్, షూర్ ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ కె.వినోద్, కానిస్టేబుల్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**శ్రీరాంపూర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణిలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో భాగంగా



శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు యోగా సాధన చేయడం సింగరేణి సంస్థలో తేదీ 16 జూన్ 2025 నుండి21 జూన్ 2025 వరకు యోగ సాధన ప్రతి ఒక్క గని, విభాగాలలో ప్రతిరోజు 15 నిమిషాలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా జనరల్ మేనేజర్ కార్యాలయంతో పాటు శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు విభాగాలలో మంగళవారం యోగ సాధన చేయడం జరిగింది. ఈ యోగ సాధనలో డీజీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, స్ట్రాట్ కంట్రోల్ అధికారులు కె. శ్రీధర్, అమర్నాథ్ రెడ్డి, సీనియర్ పిఓ పి. కాంతారావు, యోగగురువులు సాంబయ్య వివిధ విభాగాల ఆధిపతులు,ఉద్యోగులు తదితరులు పాల్గొనడం జరిగింది.

### వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు

# అందించేందుకు కృషి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకే విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక పనిచేస్తుందని సిజిఆర్ఎఫ్-2 నిజామాబాద్ చైర్ పర్సన్ ఈ నారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలోని ఈఆర్వో ఆఫీస్ ముందు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ( సి జిఆర్ఎఫ్ ) ఆధ్వర్యంలో జరిగిన ఖానాపూర్, కడెం, పెంబి ,దస్తురాబాద్, మామడ మండలాలకు చెందిన వినియోగదారుల సదస్సులో మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి సమస్యలు ఉన్న ముందుగా స్థానిక కార్యాలయాల్లో అధికారులకు విన్నవించాలని అయినప్పటికీ పరిష్కారం కాని వారు నిజామాబాదులోని 8 జిల్లాలకు సంబంధించిన సి జి ఆర్ ఎఫ్ కార్యాలయంలో గల కన్స్యూమర్ ఫోరంను ఆశ్రయించవచ్చని పేర్కొన్నారు. విద్యుత్తు మోటారు వినియోగించే ప్రతి రైతు తప్పనిసరిగా కెపాసిటర్ ను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సదస్సులో తొమ్మిది దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ వకీల్ తోపాటు నాయకులు నాయిని సంతోష్, ఎల్ ఆర్ ఉపాలి, తదితరులు పలు సమస్యలపై వేరు వేరుగా అధికారులకు వినతి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం టెక్నికల్ మెంబర్ రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ కిషన్, ఎస్ ఈ సుదర్శనం, డిఈ ఈ నాగరాజు,ఏడిటి శ్రీనివాస్, ఏఈ రామ్ సింగ్ తదితరులు ఉన్నారు.

### ఒక మార్పు - అభివృద్ధి కి మలుపు' లో

# భాగంగా రక్తదాన శిబిరం

**మంచిర్యాల టౌన్, జూన్ 17,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచిర్యాల నగరపాలక సంస్థ లో 100రోజుల కార్యాచరణ ప్రణాళిక తో 'ఒక మార్పు - అభివృద్ధి కి మలుపు' అనే కార్యక్రమం ప్రారంభించారు.ఈ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ లో రెడ్ క్రాస్ సొసైటీ సహకారం తో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ బ్లడ్ క్యాంపు లో 50 మంది మున్సిపల్ కార్మికులు రక్తదానం చేశారు.కార్యాలయ ఆవరణలో మెప్మా వారి చే ఫుడ్,క్లాత్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.ఈ ఫుడ్ మేళా లో మెప్మా ఎస్.హెచ్.జీ వారు చేసిన బుట్టలు,క్లాత్ బాగ్స్,లేడీస్ పర్సులు,ఫుడ్ ఐటమ్స్ ఆకట్టుకున్నాయి.100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగం గా 50అంశాలతో కూడిన కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలిపారు.పరిశుద్ధ కార్యక్రమాలు, ఇంకుడు గుంతల నిర్మాణం,వనమహోత్సవం లో భాగంగా మొక్కలు నాటడం,ఇంటి ఇంటికి తిరిగి ఇంటి నెంబర్లు లేని ఇళ్లకి నెంబర్లు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ఇళ్లలో చిన్న చిన్న వ్యాపారలు చేసే వారికీ వ్యాపార లైసెన్స్ ఇవ్వడం,బస్తిలలో,కాలనీలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపిక చేసిన ఏరియాలలో తమ సిబ్బంది 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై అవగాహన కల్పిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థమేనేజర్ విజయ్ కుమార్, సానిటరీ సూపర్వైజర్ రాజ్ మనోహర్, శానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం, రెవెన్యూ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, జే ఏ ఓ అనిత దేవి, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ ప్రశాంత్, 60 మంది వార్డు ఆఫీసర్లు,మెప్మా టీ ఎం సి చంద్రయ్య, సి ఓ అరుణ, సరోజ,సుజాత, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, నగరపాలక సంస్థకార్మికులు తదితరులు పాల్గొన్నారు.




ప్రజా ప్రభుత్వంలో

# తిరగబడ్డ ప్రజలు

## - ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అన్యాయం అంటూ ధర్నా - వర్షాన్ని సైతం లెక్కచేయని అర్హులు - రెండవ విడతలో ఇళ్ళు ఇస్తానన్న ఎమ్మెల్యే - రెండవ విడతపై నమ్మకం లేదంటున్న ప్రజలు

**కడెం సూర్య మేజర్ న్యూస్ :**

అసలైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకుండా ఇల్లు, భూమి, జాగలున్న కొందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరై, ఇందిరమ్మ ఇళ్ల అర్హులకు స్థానిక నాయకులు అన్యాయం చేశారని, ఆందోళన వ్యక్తం చేస్తూ, అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూర్ ప్రధాన రహదారిపై మండుటెండలో సుమారుగా 12 గంటల పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బైఠాయించి ధర్నా,రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని, ఇందిరమ్మ కమిటీ వారు అనర్హుల నుండి డబ్బులు వసూలు చేసి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు అని అన్నారు. గ్రామంలో రి సర్వే నిర్వహించి , లిస్ట్ నుండి అనర్హుల పేర్లు తొలగించి అర్హులకు ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బొజ్జు పటేల్, కలక్టర్ అభిలాష అభినవ్ వచ్చి పక్క హామీ ఇస్తేనే ఆందోళనలు విరమిస్తామని, లేదంటే ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసే సమయంలో పెద్ద ఎత్తున ధర్నాకు సిద్ధమై, ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. స్థానిక నాయకులు వారికి అనుకూలంగా ఉన్నవారికే ఇళ్లను సాంక్షన్ చేశారని, అసలైన అర్హులకు అన్యాయం చేశారని బాధితులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఆందోళన పెద్దగ అవుతున్న తరుణంలో ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడుతూ రెండవ విడతలో అందరికీ ఇళ్ళు ఇస్తానని అన్నారు. ఈ మాటలకు వినని లబ్ధిదారులు మొదటి విడతలో అనర్హులు ఉన్నారు అని, వారిని ఈ విడతలో తొలగించి మమ్మల్ని చేర్చి,రెండవ విడతలో వారికి ఇవ్వాలి అని ఎమ్మెల్యేకి తెలిపి , వర్షంలో ను సైతం వారి ధర్నాను కొనసాగిస్తూ, రాత్రి వరకు వారి ధర్నాను కొనసాగించారు.

### ధర్నా చేస్తూ స్పృహ కోల్పోయిన మహిళలు

తమకు రావాల్సిన ఇందిరమ్మ ఇళ్లను వేరే వాళ్లకు కేటాయించారు అని బాధ పడుతూ, ఎండలో ధర్నా కు దిగిన మహిళల నుండి ఇద్దరు మహిళలు స్పృహ కోల్పోవడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. ఇంకా ఆందోళన ఎక్కువ అయే సమయంలో ఎంపీఓ అక్కడికి చేరుకుని వారి సమస్యను ఎంపిడిఓ, కలెక్టర్ కు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తా అని పలు మార్లు అన్న ప్రజలు వారి ఆందోళనను కొనసాగించారు.

### అనర్హులను తొలిగించే వరకు ప్రక్రియను నిలిపివేయాలి - వేముల రాజవ్వ,అర్హులు లింగాపూర్ గ్రామం



అనర్హులను తొలగించి అర్హులను చేర్చే వరకు లింగాపూర్ గ్రామంలో తదుపరి కార్యాచరణను నిలిపివేయాలి. ఇప్పటివరకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ నుండి ఇళ్ల పత్రాలను వెనక్కి తీసుకుని,ఈ విషయంలో కలెక్టర్, ఎమ్మెల్యే చొరవ చూపి ఆ జాబితాను మరో మారు సిద్ధం చేసి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి.

### స్పందించని అధికారులు

కడెం మండలం లింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ది దారులు రాస్తా రోకో ధర్నా నిర్వహించగా ఎన్ని గంటలు కావస్తున్న మండల ఎంపిడివో, జిల్లా అధికారులు మాత్రం స్పందించడం లేదు.ధర్నా దగ్గరకు చేరుకున్న పోలీసులు సైతం ఎంపిడిఓ కి ఫోన్ చేసిన తను ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఇందిరమ్మ ఇళ్ల అనర్హుల ఎంపికలో అధికారుల పాత్ర ఉందేమోనని లబ్ధిదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్,ఎమ్మెల్యే వచ్చి న్యాయం చేసే వరకు ప్రతి రోజు ధర్నా చేస్తూనే ఉంటాం అన్నారు.

## నకిలీ పత్రాలు సృష్టించి భూములు కబ్జా చేస్తే ఖబర్దార్

**ఆదిలాబాద్ ప్రతినిధి ,జూన్ 17,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కడైనా నకిలీ పత్రాలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని జిల్లా పోలీసులు ఖబర్దార్ అండ్ హెచ్చరించారు.ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిలో ప్రధాన నిందితుని అరెస్టు చేసినట్లు ఆయన వివరాలు వెల్లడించారు.పట్టణంలో 1970 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం కైలాస్ నగర్లో 20 ఎకరాల స్థలాన్ని నాన్ గెజిటెడ్ అధికారుల సొసైటీకి కేటాయించగా ఈ సొసైటీ 1977 సంవత్సరంలో కైలాష్ నగర్ లో 225 ప్లాట్ లు గా విభజించి సభ్యులకు కేటాయించిందనీ తెలిపారు.అందులో 8 ప్లాట్లను సొసైటీ సభ్యులు ప్రాంత అభివృద్ధికి,పార్కు, యుటిలిటీస్కి సంబంధించి వదిలి వేశారని తెలిపారు.ఈ వదిలివేసిన ఎనిమిది ప్లాట్లలోని రెండు ప్లాట్లను ఎలాగైనా కబ్జా చేయాలని దురుద్దేశంతో నేరస్తుల ముఠా నకిలీ పత్రాలు సృష్టించారని పేర్కొన్నారు.ఇందులో షేక్ అర్బజ్ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని,షేక్ సమీ,సయ్యద్ ఇమ్రాన్,పర్వీన్ బేగం,షేక్ నూర్జహాన్లు కలిసి రెండు ప్లాట్లను కొట్టేయాలని పన్నాగం చేశారన్నారు. ఈ ఐదుగురిలో కీలక సూత్రధారి ముఖ్యుడు లిషేక్ అర్బజ్ను మంగళవారం దస్నాపూర్ వద్ద మావల ఎస్సై ముజాహిద్ పట్టుకోవడం జరిగిందని తెలిపారు.షేక్ అర్బస్ 2002 సంవత్సరంలో సొసైటీలోని రెండు ప్లాట్లు (4,5) సృష్టించిన పత్రాలు ఆధారంగా మున్సిపాలిటీ నుండి హౌస్ నెంబర్లను తీసుకొని వాటికి ఓపెన్ ప్లాట్ టాక్సు చెల్లిస్తూ ఉండడం జరిగిందన్నారు.మొదట సయ్యద్ షమీ,పర్వీన్ బేగంల పై రెండు ప్లాట్లకు సంబంధించిన నకిలీ పత్రాలను సృష్టించి వాటిని మొదటగానే తన ముఠా సభ్యులైన సయ్యద్ ఇమ్రాన్,షేక్ నూర్జహాన్లపై సెల్ డిడ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు.ఈ ఘటనపై 2024 సంవత్సరంలో కమిటీ సొసైటీ సభ్యులైన లోక ప్రవీణ్ రెడ్డి ఫిర్యాదు మేరకు మావల పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 275/24తో కేసు నమోదు చేయగా నిందితులపై 447, 341, 420, 468,471, 467, 129 (బి) ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఇదివరకే ఈ ప్రధాన నిందితుడిపై పలు పట్టణంలో వివిధ కేసులు నమోదయినట్లు తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి భూములను కాజేయాలని కబ్జా చేయాలని ఉద్దేశం కలవారిని జిల్లాపోలీసులుకఠిన చర్యలుతీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా నిన్న రూరల్ పోలీస్ స్టేషన్లో గొడ్డల శ్రీనివాస్ అనే వ్యక్తి నకిలీ పత్రాలను సృష్టించి భూఆక్రమణలు చేస్తూ ,సర్వేనెంబర్ 68లో స్థలాలు ఆక్రమణ, భూ ఆక్రమణలు చేస్తూ ఉండడంతో అతనిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు.

## సివిల్ సర్వీసెస్ పరీక్షల అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్ధతిన ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ - జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్

**మంచిర్యాల,జూన్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ) 2025 కొరకు షెడ్యూల్ తెగలు, షెడ్యూల్డ్ కులములు, వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు హైదరాబాద్లోని రాజేంద్రనగర్ లో గల గిరిజన ఐ.ఎ.ఎస్. స్టడీ సర్కిల్ లో రెసిడెన్షియల్ పద్ధతిన ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ ఒక మంగళవారం ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైపు, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయలకు మించి ఉండరాదని తెలిపారు. అభ్యర్థులు జూలై 4, 2025 తేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తు, సూచనల కొరకు http://studycircle.cgg.gov.in, ttp://twd.telangana.gov.in వెబ్ సైట్ లలో సంప్రదించవచ్చని, వివరాలకు పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు 6281766534 నంబర్ లు సంప్రదించవచ్చని, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రైతుల ఖాతాలలో భరోసా నిధులు జమా

**మొదటి పేజీ తరువాయి...**

మొత్తంగా జిల్లాలో 1,68,238 మంది రైతులకు గాను 342.30 కోట్లు ప్రభుత్వం జమ చేయనుందని అన్నారు.కొత్తగా పట్టాలు పొందినవారు వారి బ్యాంక్ ఖాతా వివరాలు సంభందిత వ్యవసాయ విస్తరణాధికారికి ఈ నెల 20 వ తేదీ లోగా సమర్పించాలని సూచించారు.మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం తో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ పేర్కొన్నారు.

## బీసీ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

**నస్పూర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**

బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి అని,సీసీసీ కార్నర్లో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టినారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ, కామారెడ్డి లో జరిగిన ఎన్నికల ప్రచారంలో, తాము అధికారంలోకి వస్తే, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని,5 ఏళ్లలో బీసీల సంక్షేమాన్ని లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని అన్నారు.స్థానిక సంస్థ ల బీసీ రిజర్వేషన్లు 42%పెంచుతామని,అన్ని జిల్లా కేంద్రాలలో బీసీ భవనాలు నిర్మిస్తామని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చి, ఒకటిన్నర సంవత్సరం అవుతున్న ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా డిమాండ్ చేస్తూన్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, గొల్లకుర్మ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, మదనబోయిన రాజన్న యాదవ్, నాయకులు శాఖపురి భీంసేన్ సీపతి రాములు,అంకం సతీష్, చెలిమెల అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలి... - ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్.

**బెల్లంపల్లి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పశులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నాల శివారులో అప్పటి బి ఆర్ ఎస్ పార్టీ నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ల ఇండ్లను అర్హులైన నిరుపేదలకు అందించాలని, రెండు సంవత్సరాలుగా కొన్ని వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని వానకు తడిసి ఎండకు ఎండి పెచ్చులు ఊడిపోతున్నా కూడా ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోకపోవడం అనేది చాలా సిగ్గుచేటు. గుంట జాగ కూడా లేని నిరుపేదలు ఎంతోమంది బెల్లంపల్లి పట్టణంలో ఉన్నారని అసలైన నిరుపేదలను గుర్తించి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఆ యొక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నాయని వెంటనే బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి ఆర్డీవో రెక్కడితే గాని డొక్కాడని నిరుపేదలు ఉన్నారని వారికి వెంటనే ఆ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని, లేని ఎడల ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

# గిరిజన ప్రజలకు

## ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని ఆదివాసి, గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలం ఆశ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ (పి.ఎం. జుగా) శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి శిబిరంలో అందుతున్న సేవలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసి, గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం లెంటిగూడ గ్రామాన్ని సందర్శించి ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయమహా అభియాన్ (పి.ఎం. జన్ మన్) మొబైల్ మెడికల్ వాహనాన్ని పరిశీలించారు. ఈ వాహనం ద్వారా గిరిజన ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వివాహనం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, రోగుల వివరాలు తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ వాహనం ద్వారా మారుమూల ప్రాంతాల గిరిజనులకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని, అవసరమైన చోట మరింత మెరుగైన సేవలు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డయేరియా పై అవగాహన కార్యక్రమం

**నస్పూర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లాలో చేపట్టిన స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా డయేరియా పై అవగాహన కార్యక్రమం నస్పూర్ పిహెచ్సిలో మంగళవారం జరిగినది. జూన్ 16వ తేదీ నుంచి జులై 31వ తేదీ వరకు ఈ కార్యక్రమము ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ అనిత జిల్లా ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ ఎన్ వెంకటేష్ నస్పూర్ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మాట్లాడుతూ, ప్రజలందరికీ డయేరియా పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలో, రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఓ ఆర్ ఎస్ ను తయారు చేయడము, ఉపయోగించటం, పైన కూడా అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ కృపాబాయి ప్రోగ్రామ్ ఆఫీసర్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు, రమేష్ సిహెచ్ఓ వెంకట్, సునీల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి

## సహాయనిధి చెక్కులు అందజేత

**సారంగాపూర్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని మలక్ చించోలి గ్రామానికి చెందిన తోట నడిపి మల్లయ్య, మైస సురేఖ,గోస్కుల రాములు,సంతోషి రవీందర్,లకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం రోజు



నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీహరిరావు అందజేశారు.మలక్ చించోలి గ్రామానికి చెందిన తోట నడిపి మల్లయ్య,60000,మైస సురేఖ 60000, గోస్కుల రాములు 47,500,సంతోషి రవీందర్ 25 వేల రూపాయలు, మంజూరైనట్లు నాయకులు తెలిపారు.ముఖ్యమంత్రి సహాయ నిధి డబ్బులు వచ్చేందుకు సహకరించిన నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి లక్ష్మణ్,దాసరి రమేష్,పడాల నర్సయ్య,బొమ్మెడ సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

**మామడ, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**
వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల నివారణకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సుశీల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో డ్రై డే నిర్వహించారు. ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. నీటిని నిల్వ ఉంచుకోకూడదని పేర్కొన్నారు.



### కనీస వసతులు లేని ప్రైవేట్ పాఠశాలల

## గుర్తింపు రద్దు చేయాలి

**- యుఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్**

**భైంసా టౌన్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్య హక్కు చట్టాన్ని అమలు చేయకుండా ఇష్ట రాజ్యాంగ ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నాయని యుఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్ నవీన్ అన్నారు.డొనేషన్,అడ్మిషన్ ఫీజు, యూనిఫామ్,నోట్ బుక్స్ ఇతర కారణాలతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఫిట్నెస్ లేని బస్సులను అధికారులు సీజ్ చేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క వస్తువులపై తమ పాఠశాల పేరు వాడుతూ ఒక వ్యాపారం, చేస్తున్నారని అనుమతి లేకుండా పాఠశాల నోట్ బుక్స్ అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలల పై మండల విద్య అధికారి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మండల విద్యా అధికారి కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

### మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసి

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**కాగజ్నగర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**
ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియమితులైన



ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలవతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ అసెంబ్లీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ ఈ కార్యక్రమము లో ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి శ్యామ్ నాయక్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**భైంసా రూరల్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**
భైంసా మండలం లోని చుచుంద్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దిబ్యాంగ్ శక్తి ఫౌండేషన్ చైర్మన్ పంచగుడి మహేష్ తన మేనకోడలి శివాన్ని మొదటి పుట్టినరోజును పురస్కరించుకుని వంద



మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ను పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గణపతి, పాఠశాల చైర్మన్ జ్యోతి, ఉపాధ్యాయులు పండరి, జి.రాజేశ్వర్, పద్మ, రోహిత్, ధర్మసేన తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో దేశం దిశా దశ మారింది

**లోకేశ్వరం, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు ముధోల్ నియోజకవర్గం లోని లోకేశ్వరం మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 11ఏళ్ల పాలనపై ముధోల్ ఎం.ఎల్.ఏ రామరావు పటేల్,నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అధ్యక్షతన మండల కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11ఏళ్ల పాలనలో భారత దేశ దిశా, దశ మారిందని అన్నారు.



నరేంద్ర మోదీ పాలనలో ఒక దళితుణ్ణి, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన సంగతిని గుర్తు చేశారు. 370 ఆర్టికల్ రద్దు, భారత రాజ్యాంగంలో కాశ్మీర్ ను భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఒక రక్తపు చుక్క నెలరాలకుండా భారత దేశంలో అతి పెద్ద సమస్యగా ఉన్న అయోధ్య రామమందిర్ నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరించిందన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం, యోగాను ప్రపంచ యోగా దినోత్సవం గా చేయడంలో మోదీ సఫలీకృతం అయ్యారని పేర్కొన్నారు. పుల్వామా దాడి సర్జికల్ స్ట్రైక్, పెహల్గోన్ దాడి తర్వాత ఉగ్రవాదుల ఏరివేతల కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం త్వరలోనే నెరవేరబోతోందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రమేష్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు,మాజీ ఆత్మ చైర్మన్ రవీందర్రావు మాజీ పిఏసిఎస్ చైర్మన్ చిన్నారావు మండల అధ్యక్షుడు బోడేక సాయన్న, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు ఒడ్నాల మురళి కొండాపురం రాజశేఖర్, ఉపాధ్యక్షులు సంతోష్ గౌడ్, మహిళా మోర్చా నాయకురాలు సరస్వతి, అనసూయ, జీవని, సంజీవరెడ్డి, భాస్కర్, విలాస్, వికాస్, సాయిందర్, భూమన్న, నారాయణ, ఆడే ఉత్తం, వెంకట్ రెడ్డి, కరీం, అనిల్ పటేల్ మొదలగువారు పాల్గొన్నారు.

## విలీన విద్యా దినోత్సవ కార్యక్రమం పాల్గొన్న ఎంఈఓ

**కాగజ్నగర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**
బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాగజ్నగర్ పట్టణంలోని వార్డు నెంబర్ 14 లో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విలీన విద్యా దినోత్సవం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం కాగజ్నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆధ్వర్యంలో నూతనంగా గుర్తించబడిన ఇద్దరు దివ్యాంగ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయడం జరిగింది మరియు తెలంగాణ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు లభిస్తున్నటువంటి సౌకర్యాల గురించి దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు మహేంద్ర చారి, ఉపాధ్యాయులు ఐ ఈ ఆర్ పి సతీష్, స్వరూప, ప్రవళిక లు పాల్గొనడం జరిగింది.




## నస్పూర్ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**నస్పూర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నికను సోమవారం నస్పూర్ లో నిర్వహించినారు. అధ్యక్షులుగా చెల్లం విక్రం, గౌరవ



సలహాదారులుగా ఆవుల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి రాజ్ కుమార్, ఎన్నికైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, పనిచేయాలని అన్నారు. ఎప్పుడైనా ఆటో డ్రైవర్కి సమస్య వస్తే, అక్కడికి తప్పకుండా కమిటీ సభ్యులు వెళ్లాలని అన్నారు. రాజకీయాలకు సంబంధం లేకుండా, ఆటో కార్మిక సంఘం పనిచేస్తుందని అన్నారు. 15 మందితో నస్పూర్ మండల్ నూతన కమిటీ ఏర్పాటు చేయడమైందని అన్నారు.

## సూర్య కథనానికి తక్షణ స్పందన

**కుబీర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**
నేటి దినపత్రిక సూర్యలో కుబీర్ గ్రామంలో వర్షపు నీటికి పొంగిపొర్లుతున్న మురికి కాలువలు అనే శీర్షికకు నిన్న అధికారులు మురికి కాలువలను జెసిబి సహాయంతో శుభ్రం చేశారు. వర్షకాల ఆరంభంలోనే మురికి కాలువలు శుభ్రంగా లేకపోవడంతో వరద నీరు రోడ్డుపైన ప్రవహించడమే కాకుండా, ఇండ్లలోకి వస్తున్నాయని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి కుబీర్ మండల ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డికి ముందస్తు చర్యలో భాగంగా మురికి కాలువలను శుభ్రపరచాలని వినతి పత్రం






అందించగా-సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో గ్రామంలో మురికి కాలువలను గ్రామపంచాయతీ సిబ్బంది చేత శుభ్రం చేయిస్తున్నారు.ఆ తర్వాత తక్షణమే గ్రామంలో అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలను అమరుస్తామని తెలియజేశారు.

## సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించిన సిడిపిఓ

**లోకేశ్వరం జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**

లోకేశ్వరం మండలంలోని సిడిపిఓ సరోజిని సూపర్వైజర్ మీనా ఆధ్వర్యంలో లోకేశ్వరం మండల కేంద్రంలోని శివాలయంలో లోకేశ్వరం తో పాటు బాగాపూర్ నగర్ బామ్ని, అబ్దుల్లాపూర్, దర్మోర, పుష్పూర్ గ్రామాలలోని నూతనంగా చేరిక అయిన అంగన్వాడి పిల్లలకు



సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తమ పిల్లల్ని అంగన్వాడి బడిలో చేర్పించాలని పిల్లల ఆలనా పాలన చూసుకోవడం జరుగుతుందని పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తదితర విషయాలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలపాలిట ఒక వరం

### – డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**నిర్మల్ జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్మల్ నియోజకవర్గంలోని 135 మంది



లబ్ధిదారులకు రూ. 45 లక్షల 64 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే, నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్,సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి ,అబ్దుల్ హాది,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్,ఆయా మండలాల అధ్యక్షులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుకార్లను నమ్మవద్దు విద్యార్థుల

## తరగతులు యథావిధిగా కొనసాగుతున్నాయి

### – జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ మండలంలోని రాజుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల



గేటుకు సోమవారం కాంట్రాక్టర్ తాళం వేసిన ఘటనపై జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి పాఠశాల తెరిపించింది. ప్రస్తుతం విద్యార్థులు యథావిధిగా తరగతులకు హాజరవుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి అనవసర పుకార్లు, అపోహలు వ్యాపిస్తున్నాయి. పుకార్లను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ద్వారా గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ప్రజలు, తల్లిదండ్రులు ఏవిధమైన భయాందోళన లేకుండా విద్యార్థులను పాఠశాలకు పంపాలని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది.

## ట్రాఫిక్ భద్రత వారియర్స్ గా యువ పౌరులు

**-పిల్లల్లో బాధ్యతాయుతమైన భావాన్ని పెంపొందిస్తే ఆదర్శంగా నిలవగలరు**

**-పాఠశాల యువ పౌరులకు రోడ్డు భద్రతపై అవగాహన**

**– ఎస్ఐ రాజశేఖర్**

**మందమర్రి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**

ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చి దిద్దవచ్చు అనే ఉద్దేశంతో పాఠశాల యువ పౌరుల కోసం రోడ్డు భద్రత అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మంగళవారం స్థానిక సింగరేణి పాఠశాల ముందర గల చౌరస్తాలో సింగరేణి పాఠశాల విద్యార్థులకు ఇప్పుడు సరైన అవగాహన కల్పిస్తే రేపటి సమాజం మరింత భద్రమవుతుందనే ఉద్దేశంతో ట్రాఫిక్ నియమాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు, రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు, సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కారు, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకం వల్ల ప్రాముఖ్యత, రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ చిన్నారుల్లో రోడ్డు నియమాల పట్ల చైతన్యం పెంపొందించడం, విద్యార్థులపై జరిగే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడం, విద్యార్థులను వారి ఇంట్లో, సమాజంలో "ట్రాఫిక్ భద్రత వారియర్స్ గా " మారేందుకు ప్రోత్సహించడం, పోలీసు, విద్యార్థుల మధ్య స్నేహపూరిత సంబంధాన్ని ఏర్పరచడం వంటివి ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక యాక్సిడెంట్ సంభవిస్తుందని, ఈ ప్రమాదాల ద్వారా చాలా మంది చనిపోవడం జరుగుతుందని, ఈ ప్రమాదాలను నివారించడానికి విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి, వారికి బహుమతిగా విద్యార్థుల చేత మామిడి పండ్లు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లేష్, సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పిల్లలకు చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమే-ఎస్పి అఖిల్ మహాజన్

**- చిన్నపిల్లల పార్కులు ప్రారంభించిన ఎస్పీ**

**- సిబ్బంది పంచాయితీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

**- పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో బాధ్యతగా వ్యవహరించాలి**

**గుడిహత్నూర్, జూన్ 17 మేజర్ సూర్య న్యూస్:**

చిన్నపిల్లలకు చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమని ఆటలు ఆడడం ద్వారా శారీరకంగా దృఢంగా ఉంటారని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గల పిల్లల పార్కును మంగళవారం ఆయన పిల్లలతో



కలిసి ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ కు దగ్గర్లో ఉన్న పిల్లలందరూ ఈ పార్క్ ను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంచాయితీ ఎన్నికల్లో సిబ్బంది గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన ఎస్పీకి సమాచారం ఇవ్వాలన్నారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. సిబ్బందికి క్రమశిక్షణ తప్పనిసరి అని విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అన్నారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ మరియు స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా వ్యవహరించి ఫిర్యాదుదారుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి పోలీస్ స్టేషన్లో ఉండే రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలన్నారు. ప్రతి ఒక్క రికార్డును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని అందుకోసం పోలీసు సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా




వ్యవహరించాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారి ముఖ్యమైన కేసులను సంబంధిత స్టేషన్ అధికారికి సమాచారం అందించి బాధితులకు న్యాయం చేకూర్చేవిధంగా పనిచేయాలన్నారు. డయల్ 100 పోలీసు సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ పోలీసులు తమ కోసం విధులు నిర్వహిస్తుంటారని గ్రామ ప్రజలకు తెలుపాలన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఏలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఇచ్చోడా సిఐ. కె. రాజు, పిఎస్ఐ మధు కృష్ణ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్నుల భువన్ సర్వేకు సహకరించండి

### - మున్సిపల్ కమిషనర్

**మందమర్రి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**

మందమర్రి పట్టణ పరిధిలోని ఆస్తుల వివరాలను కచ్చితత్వంగా నమోదు చేసేందుకు ప్రవేశపెట్టిన ఆస్తి పన్నుల భువన్ సర్వే ఈ నెల 18 నుండి ఆగస్టు 1 వ తారీఖు వరకు నిర్వహించడం జరుగుతుందని పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేలో భాగంగా ఉపగ్రహ ఆధారిత ఫోటోలు తీయడంతో పాటు ఆస్తి పన్నుకు సంబంధించి క్షేత్రస్థాయిలో సిబ్బంది పర్యటించి వివరాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేస్తారని తెలిపారు. సర్వే కొరకు మీ వద్దకు వస్తున్నటువంటి వార్డు అధికారులకు, బిల్ కలెక్టర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే వ్యాపార వాణిజ్య సముదాయముల నిర్వహణ ధారులు మీ షాపుల ట్రేడ్ లైసెన్సులు తనిఖీ చేస్తారని, అవి లేని పక్షంలో మీ యొక్క షాపులను తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం సీజ్ చేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు.